జిల్లా టెలికాం సలహా సంఘం సభ్యులుగా బాలానందం

ప్రజాశక్తి - భీమడోలు

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ జిల్లా టెలికాం సలహా సంఘం సభ్యులుగా భీమడోలు మండలం కురెళ్లగూడెం గ్రామానికి చెందిన ఉండవల్లి బాలానందం నియమితులయ్యారు. ఈ మేరకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ సిఫార్సుతో నియామకం చేసినట్లు బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఉండవల్లి బాలానందం ఏలూరు జిల్లా పరిధిలో టెలికాం సేవలు మరింత విస్తృత పరిచేందుకు, దాని మెరుగైన సేవలు ప్రజలకు మరింతగా అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. తనకు పదవి దక్కటానికి సహకరించిన టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు.

స్క్రీనింగ్‌లో క్యాన్సర్ అనుమానితులు..!

- వైద్య ఆరోగ్యశాఖ ఇంటింటా సర్వేలో దడ పుట్టిస్తున్న కేసులు
- ఏలూరు జిల్లాలో 2.24 లక్షల మంది సర్వేలో 1,912 మంది అనుమానితులు
- రాష్ట్రంలో అనుమానిత కేసుల్లో మూడోస్థానంలో ఏలూరు జిల్లా
- పశ్చిమలో లక్షా 29 వేల మంది సర్వేలో 1,145 అనుమానిత కేసులు
- ఇతర పరీక్షలు నిర్వహణ తర్వాత వ్యాధి నిర్ధారణ
- షుగర్, బిపి అత్యధిక కేసులు నిర్ధారణ
- మరో ఆరు నెలలపాటు సాగనున్న సర్వే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి



వైద్య ఆరోగ్య శాఖ ఇంటింటా నిర్వహిస్తున్న సర్వేలో క్యాన్సర్ అనుమానిత కేసులు పెద్దసంఖ్యలో నమోదవుతున్నాయి. సర్వే చేస్తున్న శాంపిల్స్‌లో ఒక శాతానికిపైగా క్యాన్సర్ అనుమానిత కేసులు ఉండటం గమనార్హం. షుగర్, బిపి కేసులు సైతం పెద్దఎత్తున ఉన్నట్లు స్క్రీనింగ్‌లో బయటపడుతున్నాయి. స్క్రీనింగ్‌లో కేన్సర్ అనుమానిత కేసుల్లో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉండటం ఆందోళన కల్గిస్తోంది. మారిన జీవన శైలి కారణంగానే క్యాన్సర్ కేసులు పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రజలు తమ జీవన శైలిలో మార్పులు చేసుకోకపోతే క్యాన్సర్ మరింత విజృంభించే ప్రమాదం పొంచి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలో గుర్తించేందుకు ప్రభుత్వం ఇంటింటా సర్వే చేపట్టింది. నవంబర్ 14న ఈ సర్వే మొదలైంది. ఏలూరు జిల్లాలో 76 పిహెచ్‌సి, యుపిహెచ్‌సిల పరిధిలో 605 బృందాలు ఈ సర్వే నిర్వహిస్తుండగా పశ్చిమగోదావరి జిల్లాలో 52 పిహెచ్‌సి, యుపిహెచ్‌సిల పరిధిలో 365 బృందాలు ఈ సర్వే నిర్వహిస్తున్నాయి. ఏలూరు జిల్లాలో 16.14 లక్షల మంది జనాభా ఉంది. నవంబర్ 14 నుంచి ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా మొత్తం 2,02445 మందిని వైద్యఆరోగ్యశాఖ బృందాలు స్క్రీనింగ్ చేశాయి. ఈ సర్వేలో ఓరల్ క్యాన్సర్ అనుమానిత కేసులు 693, బ్రెస్ట్ క్యాన్సర్ అనుమానితులు 578, సర్వేకల్ క్యాన్సర్ అనుమానితులు 641 మొత్తం 1,912 అనుమానిత కేసులు నమోదయ్యాయి. స్క్రీనింగ్ జరిగిన సంఖ్యలో క్యాన్సర్ అనుమానితుల సంఖ్య 1.05 శాతంగా ఉంది. రాష్ట్రవ్యాపంగా ఏలూరు జిల్లా క్యాన్సర్ అనుమానిత కేసుల సంఖ్యలో మూడో స్థానంలో ఉండటం ఆందోళన కల్గించే అంశంగా చెప్పొచ్చు. క్యాన్సర్ నిర్ధారణ రోగుల సంఖ్య 225గా తేలింది. హైపర్ టెన్షన్ నిర్ధారణ కేసులు 35,359, సుగర్ వ్యాధి నిర్ధారణ కేసులు 27,662గా తేలాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 14 లక్షలకుపైగా జనాభా ఉండగా ఇప్పటి వరకూ లక్షా 29 వేల మందిని వైద్యఆరోగ్యశాఖ బృందాలు స్క్రీనింగ్ చేశాయి. ఈ సర్వేలో ఓరల్ క్యాన్సర్ అనుమానిత కేసులు 440, బ్రెస్ట్ క్యాన్సర్ అనుమానితులు 298, సర్వకేల్ క్యాన్సర్ అనుమానిత కేసులు 407 మొత్తం 1,145గా నమోదయ్యాయి. షుగర్ కేసులు 13,093, బిపి కేసులు 10,439గా తేలాయి. క్యాన్సర్ అనుమానిత కేసులు ఎక్కువగా నమోదవుతుండటంతో వైద్యఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.

ఏలూరు జిల్లాలో స్క్రీనింగ్ వివరాలు

జిల్లా జనాభా: 16,74,079
స్క్రీనింగ్ చేసిన వారు: 2,02,2445 మంది
ఓరల్ క్యాన్సర్ నిర్ధారణ: 45, అనుమానితులు: 693
బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ: 103, అనుమానితులు: 578
సర్వేకల్ క్యాన్సర్ నిర్ధారణ: 77, అనుమానితులు: 641
బిపి కేసుల నిర్ధారణ: 35,359, అనుమానితులు: 23,421
షుగర్ కేసుల నిర్ధారణ: 27,662, అనుమానితులు: 29,350

పశ్చిమగోదావరి జిల్లాలో స్క్రీనింగ్ వివరాలు

మొత్తం జనాభా 14 లక్షలకుపైగా
స్క్రీనింగ్ చేసిన వారు: లక్షా 29 వేలు
ఓరల్ క్యాన్సర్ అనుమానితులు: 440
బ్రెస్ట్ క్యాన్సర్ అనుమానితులు: 298
సర్వేకల్ క్యాన్సర్ అనుమానితులు: 407
షుగర్ కేసులు: 13,093
బిపి కేసులు: 10,439

అనుమానితులకు పరీక్షలపై ప్రత్యేక చర్యలు

క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నవారిని ముందుగా పిహెచ్‌సి వైద్యులు ప్రత్యేకంగా మరిన్ని పరీక్షలు చేస్తారు. వారికి అనుమానం వస్తే ప్రత్యేక ఓపి కింద పింక్ స్లిప్ ఇస్తారు. ఈ స్లిప్ తీసుకున్నవారు రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, విజయవాడ జిజిహెచ్ ఆసుపత్రుల్లో ఎక్కడికైనా వెళ్లొచ్చి ఉంటుంది. ఈ ఆసుపత్రుల్లో దీనికోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఆసుపత్రిలో విఐపి వార్డు తరహాలో రూమ్ నెంబర్ 222 ఏర్పాటు చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖాధికారులు చెబుతున్నారు. జిజిహెచ్‌లో రోజువారీ ఓపి రోగులతో సంబంధం లేకుండా పింక్ స్లిప్ ఇచ్చిన వారిని నేరుగా తీసుకెళ్ళి సంబంధిత వార్డుల్లో ప్రత్యేకంగా పరీక్షలు చేస్తారు. అవసరమైతే బయాప్సీ పరీక్షలు నిర్వహిస్తారు. ఒకవేళ క్యాన్సర్ నిర్ధారణ అయితే అంకాలజీ విభాగానికి పంపిస్తారు. ఈ పరీక్షలు, వైద్యం అంతా ఉచితంగా ప్రభుత్వం చేస్తోంది. దీనిపై అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రెండు జిల్లాల్లో క్యాన్సర్ అనుమానిత కేసుల నమోదుపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాల్లో ఆరోగ్యంపై పూర్తి అవగాహన కల్పిస్తేనే రోగాలకు చెక్‌పెట్టే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముందస్తుగా క్యాన్సర్ లక్షణాలను గుర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందనే అభిప్రాయం జనంలో నెలకొంది. ఈ సర్వే ఇంకా ఆరు నెలలపాటు జరగనుంది. ప్రతి ఇంటిలోనూ ఈ స్క్రీనింగ్ జరగనుంది.

అంబేద్కర్‌పై వ్యాఖ్యలు నిరసిస్తూ ఆందోళన

ప్రజాశక్తి - భీమడోలు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక మార్కెట్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన దాడి చేస్తుందన్నారు. దానిలో భాగంగానే అంబేద్కర్‌పై అమిత్‌షా అవమానకర వ్యాఖ్యలు చేశారన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవశ్యకత మరోసారి తెరపైకి వచ్చిందన్నారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోగులమండ ప్రసాదరావు మాట్లాడుతూ అమిత్‌షా వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. తక్షణమే అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాది రాకేష్ మాట్లాడుతూ అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగానికి ద్రోహం చేయడమేనన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముల్లగిరి జాన్సన్, యుగంధర్, రాహుల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ శర్మ, బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు

పెంచిన విద్యుత్ భారాలను ఉపసంహరించాలి

సిపిఎం ఆధ్వర్యాన ఆందోళనలు

ఉంగుటూరు : నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు ఆదివారం చేబ్రోలులో కరెంటు బిల్లులను దహనం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు విద్యుత్ బిల్లుల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు, గత ప్రభుత్వం అదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సిపిఎం నాయకులు నారపల్లి రమణారావు, సీరా అప్పారావు, చిలకంటి భాస్కరరావు, సూరిబాబు, కొమ్మినే యేసు, దుర్గారావు, తదితరుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

కలిదిండి : విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలని, అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం కోరుకొల్లు శాఖ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. సిపిఎం కలిదిండి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు, సిపిఎం కార్యకర్తలు గోసంగి వినోద్, జ్ఞానేష్, రమేష్, లాజరు, దొర బాబు, వెంకటేశ్వరరావు, తంబి పాల్గొన్నారు.

పోలవరం : సామాన్యులపై రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాలు మోపడం దురదృష్టకరమని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. మండలంలోని కోయనాగంపాలెం ప్రధాన కూడలి వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసన చేశారు. ఈ సందర్భంగా కారం భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల కాలంలో ఇష్టారాజ్యంగా కరెంట్ ఛార్జీలు పెంచడం బాధాకరమన్నారు. ట్రూ అప్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచడం తగదన్నారు. విద్యుత్ భారాలతో పాటు స్మార్ట్‌మీటర్ల బిగింపు మరింత అంధగారంలోకి నెట్టివేస్తుందన్నారు. అదానితో గత ప్రభుత్వం కుదుర్చుకున్న సెకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొరగం భూచంద్రరావు, మడివి చలపతిరావు, మీడియం పండు, సవలం రామలక్ష్మి, మడకం వీరస్వామి, సవలం అమ్మాజీ, కాకి రాజు, కాకి బాలరాజు పాల్గొన్నారు.

చాట్రాయి : పెంచిన విద్యుత్ భారాలను ఉపసంహరించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని కోటపాడు గ్రామంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిఎన్ఎం.సూరి, ఎం.మన్మధరావు, ఎం.చెన్నారావు, వి.గోపాల్‌రావు, ఎం.నాగేశ్వరరావు, ఎన్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్‌లో మెరుగైన వైద్యం

ప్రతి జిల్లాలో నెలకు 40 వేల నుంచి 50 వేల మందికి ఓపిలో చికిత్స
కీళ్ల నొప్పులు, చర్మ, మహిళా సమస్యల బాధితులు అధికం
వైద్య సేవల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి
ఆయుష్ జోన్-2 ఏలూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.కల్పనా కటాక్షం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఆయుష్ వైద్యశాఖ పరిధిలో మెరుగైన సేవలందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని, ఆయుర్వేదం, యునానీ, హోమియో వైద్య సేవలవైపు జనం ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని ఆ శాఖ జోన్-2 ఏలూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.కల్పనా కటాక్షం తెలిపారు. ప్రజాశక్తి నిర్వహించిన ముఖాముఖిలో ఆమె మాట్లాడారు. ఆయుష్ పరిధిలో వైద్యసేవలు పొందే రోగుల సంఖ్య పెరుగుతుందని, ప్రతినెలా ఓపి సంఖ్య పెరుగుతుండటమే అందుకు నిదర్శనమని విభజిత ఎనిమిది జిల్లాలకు చెందిన రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఎనిమిది జిల్లాల పరిధిలో ఎన్ని ఆసుపత్రులు ఉన్నాయి, ఎంతమంది సిబ్బంది సేవలందిస్తున్నారు, ఏయే సమస్యలు ఉన్నవారు ఎక్కువగా ఆయుష్ ఆసుపత్రులకు వస్తున్నారు, ఆయుష్‌లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇటీవల కాలంలో తీసుకున్న చర్యలు ఏమిటీ వంటి పలు ప్రశ్నలకు ఆమె సమాధానాలిచ్చారు.

ప్రశ్న: ఏలూరు రీజనల్ పరిధిలో ఏయే జిల్లాలు ఉన్నాయి. వాటి పరిధిలో ఎన్ని డిస్పెన్సరీల్లో వైద్య సేవలు అందుతున్నాయి?

ఆర్‌డిడి: అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలు మొత్తం ఏడు ఆయుష్‌శాఖ రీజనల్ పరిధిలో ఉన్నాయి. ఈ జిల్లాల పరిధిలో మొత్తం 114 డిస్పెన్సరీల్లో వైద్యసేవలు అందుతున్నాయి.

ప్రశ్న: ఆయుష్ శాఖ పరిధిలో ఏయే విభాగాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు?

ఆర్‌డిడి: ఆయుష్ శాఖలో ఆయుర్వేదం, యునానీ, హోమియో వైద్యసేవలు అందుతున్నాయి. రీజనల్ పరిధిలో 88 ఆయుర్వేదం, 48 హోమియో, ఎనిమిది యునానీ డిస్పెన్సరీలు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం మెడికల్ ఆఫీసర్లతో సహా 151 మంది వరకూ సిబ్బంది పని చేస్తున్నారు.

ప్రశ్న: ఆయుష్ శాఖలో వైద్యసేవలు మెరుగుపర్చేందుకు ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఆర్‌డిడి: ప్రకృతి పరిరక్షణ యాప్‌లో ఎప్పటికప్పుడు రోగుల వివరాలు అప్‌లోడ్ చేయడం జరుగుతోంది. ప్రత్యేక క్యాంపులు నిర్వహించడంతోపాటు నేషనల్ రూరల్ హెల్త్‌మిషన్ 20 డిస్పెన్సరీల్లో ప్రత్యేకంగా గుర్తించి సేవలు అందించడం జరుగుతోంది. వీటిలో పెనుగొండ, పాలకొల్లు, ధవళేశ్వరం, ముస్తాబాద్, ఉయ్యూరుల్లో నేచురోపతి వైద్యసేవలు, నగరంలో యునానీ సేవలు, పెదపాడులో హోమియో, గోకవరం, మైలవరం, మొవ్వ, పోతూనూరులో ఆయుర్వేదం వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నాం. నాడు-నేడు కింద 36 డిస్పెన్సరీల్లో ఒక్కోదానిలో రూ.మూడు లక్షలు ఖర్చు చేసి మెరుగైన సౌకర్యాలు కల్పించిన పరిస్థితి ఉంది.

ప్రశ్న: ఆయుష్ పరిధిలో యోగా తరగతులు ఏమైనా నిర్వహిస్తున్నారా?

ఆర్‌డిడి: నేచురోపతిలో యోగా చేయిస్తారు.

ప్రశ్న: ఆయుష్ డిస్పెన్సరీల్లో వైద్యులు, సిబ్బంది సరిపడా ఉన్నారా?

ఆర్‌డిడి: మెడికల్ ఆఫీసర్లు 142 మందికిగాను 72 మంది ఉన్నారు. పారా మెడికల్ సిబ్బంది 150 మందికిగాను 90 మంది ఉన్నారు. క్లాస్-4 సిబ్బంది 40 మంది వరకూ పని చేస్తున్నారు. కొత్తగా మెడికల్ ఆఫీసర్ల నియామకం జరుగుతోంది. త్వరలోనే సిబ్బంది కొరత తీరనుంది.



ప్రశ్న: ఆయుష్ వైద్యసేవలు పొందే రోగుల సంఖ్య ఎంతవరకూ ఉంది?

ఆర్‌డిడి: ఏలూరు జిల్లాలో నెలకు 40 వేల మంది రోగులు వైద్యసేవలు పొందుతున్నారు. మిగిలిన జిల్లాల్లోనూ 40 నుంచి 50 వేల మంది వరకూ వైద్యసేవలు ప్రతినెలా పొందుతున్నారు.

ప్రశ్న: ఆయుష్ డిస్పెన్సరీలకు ఎక్కువగా ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు వస్తున్నారు?

ఆర్‌డిడి: చర్మ వ్యాధి, బలహీనత, మోకాళ్ల నొప్పులు, మహిళలకు సంబంధించిన సమస్యలు, ఆయాసం వంటి రోగాలకు సంబంధించిన వారు వస్తుంటారు.

ప్రశ్న: మందుల కొరత ఏమైనా ఉందా?

ఆర్‌డిడి: మందులకు సంబంధించి ఎటువంటి కొరతా లేదు. ప్రభుత్వం కావాల్సిన మందులు పంపిస్తోంది.

నిధుల దుర్వినియోగంపై విచారణ పూర్తి

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని బొర్రంపాలెం పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై నిర్వహించిన విచారణ పూర్తయినట్లు జంగారెడ్డిగూడెం డిఎల్‌పిఒ ఎండి.రజావుల్లా తెలిపారు. బొర్రంపాలెం గ్రామ పంచాయతీలో గత కొన్ని రోజులుగా జరిగిన విచారణ పూర్తయిన సందర్భంగా ఆదివారం డిఎల్‌పిఒ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల బొర్రంపాలెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గుండె పాండురంగ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. గత నెల రోజులు విచారణ చేసి నిధుల దుర్వినియోగమైనట్లు గుర్తించినట్లు తెలిపారు. బాధ్యులపై చర్యలు చేపట్టి దుర్వినియోగమైన నిధుల రికవరీ చేసేవిధంగా జిల్లా పంచాయతీ అధికారికి సిఫారసు చేస్తూ నివేదిక పంపినట్లు ఆయన తెలిపారు.



లెటర్ అందుకుంటున్న ఫిర్యాదుదారుడు

పోలవరం ప్రాజెక్టును సందర్శించిన విద్యార్థులు

మొదట అనుమతుల్లేవనడంతో నిరాశకు గురైన తూర్పుగోదావరి జిల్లా విద్యార్థులు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టును తూర్పుగోదావరి జిల్లా గొల్లలమామిడాడ గమ్యం హైస్కూలు విద్యార్థులు ఆదివారం సందర్శించారు. ఏడు స్కూలు బస్సుల్లో 350 మంది విద్యార్థులు ఉదయాన్నే ప్రాజెక్టుకు చేరుకోగా అనుమతులు లేవని ప్రాజెక్టు భద్రతా బలగాలు చెకోపోస్టు వద్ద వారిని ఆపి వెనక్కి పంపారు. వంద కిలోమీటర్లు ప్రయాణించి వచ్చామని దయచేసి అనుమతించమని వేడుకున్నా అనుమతించకపోవడం నిరాశతో వెనుదిరిగారు. తదుపరి ఉన్నతాధికారులతో ఫోన్‌లో సంప్రదించడంతో ఇఇ వెంకటరమణ పోలవరం సందర్శనకు అనుమతించారు. దీంతో విద్యార్థులు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. స్పిల్‌వేను చూసిన విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొట్టారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు అనుమతుల విషయంలో సిఇ నరసింహమూర్తిని వివరణ కోరగా పోలవరం ప్రాజెక్టు సందర్శనకు ముందుగా అనుమతులు తీసుకోవాలని, పనులు జరుగుతున్న ప్రాంతాల వెసులుబాటును బట్టి సంబంధిత ఇంజినీర్లతో డెమో ఇప్పించి ప్రాజెక్టు సందర్శన చేయిస్తామని తెలిపారు.

విద్యార్థులను తీసుకొచ్చిన స్కూల్ బస్సులు

నేడు వినతులు స్వీకరణ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ : కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)ను సోమవారం మండల, డివిజన్, మున్సిపల్ స్థాయిలోనూ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల, డివిజన్, మున్సిపల్ కార్యాలయాల్లో అందించవచ్చునని పేర్కొన్నారు.

నవోదయలో అపూర్వ కలయిక

ప్రజాశక్తి - పెదవేగి

వారంతా వివిధ హోదాల్లో స్థిరపడ్డారు. అయితే బాల్యంలో తమకు విద్య నేర్పిన గురువులను జ్ఞపిక్తి తెచ్చుకుంటూనే సోషల్ మీడియా ద్వారా వివిధ సందర్భాల్లో పలుకరించుకుంటున్నారు. తమ భవిష్యత్తుకు పునాది వేసిన విద్యాలయాన్ని వీడి 25 సంవత్సరాలైన సందర్భంగా అక్కడే మళ్లీ కలుసుకోవాలని అనుకున్నారు. దీనిపై ఒకరికొకరు సందేశాలిచ్చుకుని ఆ విద్యాలయంలో వాలిపోయారు. ఈ అపూర్వ కలయికకు వేదికైంది పెదవేగిలోని నవోదయ విద్యాలయం. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ విద్యాలయంలో ఆరో తరగతిలో చేరి చేరి ఏడేళ్లు కలిసి చదువుకున్నామని, 2006లో 12వ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత చదువుల నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్లామని వారు తెలిపారు. సుమారు 35 మంది కుటుంబ సమేతంగా విచ్చేశారు. నాడు చదువు చెప్పిన గురువులు కెవి.నాగరాజకుమార్, విబికె.మూర్తి, శేఖర్‌బాబు, డి.శ్రీనివాసరావు, శాంతారావు, పి.కోటేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, ఎన్‌పి.సుజాత, లక్ష్మణరావు తదితరులు హాజరయ్యారు. వారిని పూర్వ విద్యార్థులు సత్కరించి తమ గురుభక్తి చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఐదో తరగతి వరకూ తల్లిదండ్రులు వద్ద ఉండి చదువుకున్నామని, ఆరోతరగతిలో ఇక్కడ చేరామని, నిక్కర్లు వేసుకుని భయంభయంగా ఇక్కడ అడుగు పెట్టామని గుర్తు చేసుకున్నారు. అప్పుడు ఈ టీచర్లే తల్లిదండ్రుల్లా తమను అక్కున చేర్చుకుని బాగోగులు చూసుకుంటూ, విద్యాబుద్ధులు నేర్పారని, తమకు మంచి, మానవత్వం, క్రమశిక్షణ, తల్లిదండ్రులను గౌరవించడం నేర్పారని, జీవిత పాఠాలను, నైతిక విలువలను ఇక్కడే నేర్చుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన కెప్టెన్ టివిఎన్.రావు, టీచర్ సింహాచలంకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ప్రిన్సిపల్ సీతామహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నవోదయ విద్యాలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

భజన కళాకారులకు గౌరవ వేతనమివ్వాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

టిటిడి దాని అనుబంధ దేవాలయాల్లో పని చేస్తున్న భజన కళాకారులకు గౌరవ వేతనం ఇవ్వాలని సకల కళాకారుల సంక్షేమ సంఘం ఏలూరు మండలాధ్యక్షుడు శ్రీహరికోటి డిమాండ్ చేశారు. ఏలూరులో ఆర్ఆర్.పేటలోని లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో కళాకారుల ప్రోత్సాహక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ దేవాలయాల్లో భజన చేసే కళాకారులకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇచ్చేలా ఈ నెల 24న జరిగే టిటిడి పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం కూల్చివేసిన అన్నమయ్య ఇంటిని ప్రస్తుతం పున:నిర్మించి అక్కడే అన్నమయ్య, హనుమంతుని విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తిరుమలలో నిత్యం జరుగుతున్న అఖండ హరినామ సంకీర్తనలకు అనుమతినిచ్చిన విధంగా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లోను, తిరుపతిలోని ప్రముఖ అనుబంధ దేవాలయాల్లో కూడా అఖండ హరినామ సంకీర్తనలు గానంచేసే విధంగా భజన బందాలకు అనుమతిని ఇవ్వాలని కోరారు. ప్రముఖ దేవాలయాల్లో భజన చేసిన కళాకారులకు రానుపోను ఛార్జీలు అందించాలని, వసతిని కల్పించాలని, భజన నేర్పే గురువులకు ప్రతి నెలా గౌరవ వేతనం రూ.10 వేలు ఇవ్వాలని కోరారు. సకల కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దువ్వి రామారావు, ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి జివిఎల్.నరసింహారావు మాట్లాడుతూ భజన బృందాలకే కాకుండా కోలాటం, చెక్కభజన, డప్పు వాయిద్యం, బుర్రకథ వంటి అనేక రకాలైన కళాకారులకు కూడా గౌరవ వేతనం ఇచ్చి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సత్యసాయి పైపులైన్లకు మరోసారి మరమ్మతులు

నీరందక దాహార్తితో జనం విలవిల
యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేయాలని వేడుకోలు

మరమ్మతులకు గురైన తాగునీటి పైపులైన్లు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం మండలంలో సత్యసాయి మంచినీటి పంపిణీకి మళ్లీ కష్టాలొచ్చిపడ్డాయి. గత రెండు వారాలుగా యడ్లగూడెం సెంటర్‌లో పైపులైన్లు మరమ్మతులకు గురై నీటి సరఫరా నిలిచిపోగా శనివారం ఉదయానికి సత్యసాయి కార్మికులు పైపులైన్లు సరిచేసి నీటి సరఫరా పునరుద్ధరించారు. అయితే పంచాయతీ డ్రెయిన్ల నిర్మాణం కోసం పాతపోలవరం గ్రామంలో రోడ్డు పక్కన పంచాయతీ కార్మికులు చేసిన తవ్వకాల్లో పైపులైన్లు రెండు ప్రాంతాల్లో పగిలిపోయి మరమ్మతులకు గురవ్వడంతో పరిస్థితి మళ్లీమొదటికొచ్చింది. మంచినీటి పంపిణీ చేసిన ఒక్కపూటలోనే నీటిపంపిణీ నిలిచిపోవడంతో, మరమ్మతులు పూర్తి కావడానికి మరో వారం రోజులు పడుతుందని సత్యసాయి కార్మికులు తెలపడంతో గ్రామస్తులు మంచినీటి కోసం ఆవేదనకు గురయ్యారు. శాశ్వత ప్రాతిపదికన మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పలుచోట్ల జాతీయ గణిత దినోత్సవం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని మాతోఫియా పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గణిత విభాగాధిపతి సిహెచ్.సుబ్బారెడ్డి నేతృత్వంలో మ్యాథ్ డిపార్ట్‌మెంట్, టీమ్ స్టూడెంట్ మిత్ర కలిసి, కాలేజ్ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ నిట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.నరసింహారెడ్డి హాజరై విద్యార్థుల జీవితంలో గణితశాస్త్రం ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునేలా సాగాయి. గత రెండు రోజులుగా నిర్వహించిన ఆరేటియన్ గ్రాండ్ మాస్టర్, మ్యాథ్స్-స్క్వేర్ వంటి ఆసక్తికరమైన పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు.

నూజివీడులో...

భీమడోలు : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకులు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త మండే సుధాకర్ రామానుజన్ నెంబర్‌గా గుర్తింపు పొందిన1729 సంఖ్య ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులచే సామూహిక పుస్తక పఠనం, విద్యార్థులు చదివిన పుస్తకాలపై సామాజిక కార్యకర్త మండే సుధాకర్ సమీక్షించారు.

ముసునూరు: శ్రీ శారదా జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల గణిత అధ్యాపకుడు ముత్యాల వేణుగోపాల్ రాసిన మ్యాథమెటిక్స్ పుస్తకాలు ఆవిష్కరించారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శ్రీ శారదా జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు కళాశాల ఛైర్మన్ కుప్పాల శంకరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గణిత శాస్త్ర గొప్పతనాన్ని, నిత్య జీవితంలో గణిత శాస్త్ర పాత్రను తెలియచేస్తూ కళాశాల గణిత అధ్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించారు. గణిత సీనియర్ అధ్యాపకులు ముత్యాల వేణుగోపాల్ రచించిన రెండు పుస్తకాలను విద్యాసంస్థల ఛైర్మన్ కుప్పాల శంకరరావు, కరస్పాండెంట్ రాధిక, ప్రిన్సిపాల్ నాగబాబు, అప్పాజీ ఆవిష్కరించారు.

టి.నరసాపురం : విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల రిటైర్డ్ రీజనల్ డిప్యూటీ సెక్రటరీ డి.వెంకయ్య తెలిపారు. మండలంలోని అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని దొమ్మేటి ఫౌండేషన్ ఫౌండర్ ప్రిన్సిపల్ డి.ఎస్‌బి.శంకరరావు ఆర్థిక సహాయంతో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస రామానుజన్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భారత దేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగుర వేసిన మహానుభావుడు రామానుజన్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, కె.శ్రీనివాసరావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడుకు చెందిన సావా విజయశ్రీ ఇటీవల కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కాపు వారి కళ్యాణ మండప అభివృద్ధి కమిటీ వారు ఆమెకు ఆర్థిక సాయం చేశారు. 27 మంది కమిటీ సభ్యులందరూ కలిసి రూ.13 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు టివి.మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు కొల్లా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బండి కిషోర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నీలం నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు మేకల అనిల్, మండా శ్రీనివాస్, గుడిసేవ రంగారావు, తోట వెంకట్రావు, చెలికాని సాయికృష్ణ, కొండూరు సత్యనారాయణ, జెకె చక్రవర్తి, పసుపులేటి రాము, లింగాల అప్పారావు, యద్ద శ్రీనివాస్, నాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్వరలోనే సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా శంకుస్థాపన చేసిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు టిడిపి కూటమి సీనియర్ నాయకులు, పి.అంకంపాలెం ఎంపిటిసి సభ్యులు నాళి శ్రీను తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు మండలవ్యాప్తంగా సుమారు రూ.కోటి నిధులను మంజూరు చేసి ఆయా గ్రామాల్లో శంకుస్థాపన చేసిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను జనవరి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న నాళి శ్రీను

గణేష్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి - ముసునూరు

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలోనే 13వ స్థానం సాధించిన ఉప్పలపాటి గణేష్‌ను మండలంలోని పలువురు టిడిపి నాయకులు అభినందించారు. మండలంలోని 16 గ్రామాలలో పోల్చుకుంటే నూజివీడు టిడిపి పరిధిలోనే కాకుండా జిల్లాలో, రాష్ట్ర స్థాయిలోనే అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు వచ్చిన సందర్భంగా టిడిపి మండల నాయకులు కోటగిరి దలరామ్, పకానటి సీతారాం, కొండేటి బాబీ, సూర్యదేవర శ్రీనివాసరావు, రావర్ల బాలకృష్ణ, గట్టల మోహన్‌రావు, కొల్లి గంగారం, మందలపు దర్మరాజు, గద్దె రఘుబాబు, మేదరమెట్ల సురేంద్ర, పులిబత్క లక్ష్మి సత్యనారాయణ, బొల్లినేని బుజ్జియ్య, పలు గ్రామాల నాయకులు అభినందించారు.

కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అసంఘటిత రంగంలో పని చేస్తున్న జటక్క, లాగుడుబండ్ల కార్మికులకు, ముఠా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏలూరు మెయిన్‌బజార్ వ్యాపారస్తుల సెంటర్‌లో ఎఐటియుసి అనుబంధ ఏలూరు నగర జటక్క, లాగుడుబండ్ల కార్మిక సంఘం 54వ వార్షికోత్సవ సభ ఆదివారం నిర్వహించారు. సభకు సంఘం అధ్యక్షులు పుప్పాల కన్నబాబు అధ్యక్షత వహించారు. గత వార్షికోత్సవం నుంచి నేటి వరకు సంఘంలోని సభ్యులు, వ్యాపారులు మృతి చెందిన వారికి సభ రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపింది. గతేడాదిగా సంఘ కార్యకలాపాలను సంఘం అధ్యక్షులు పుప్పాల కన్నబాబు వివరించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు శాంతినగర్ మన్నా చర్చి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రోషన్‌కుమార్ మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ఎవరిని ఎవరూ బాధపెట్టకుండా తోటివారికి సహాయ పడటం వంటి లక్షణాలు అందరూ కలిగి ఉండాలని చెప్పారు. మన పండుగలు బోధించే మంచిని అందరూ గ్రహించాలన్నారు. మన్నా చర్చి ఆధ్వర్యంలో ఎంఎల్ఎ రోషన్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రభుత్వాసుపత్రిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరుతూ ఎఐటియుసి ఆధ్వర్యంలో రెండోరోజు ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.బాబు మాట్లాడుతూ 23వ తేదీ లోపు జీతాలు చెల్లించకపోతే 24వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు టి.మరియమ్మ, రాజు, కుమారి, రాము, తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని రామకృష్ణ సేవా సమితి ఆవరణలో తిరివీధి లక్ష్మీ రామారావు, మదర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.నరేంద్రసింగ్ మాట్లాడుతూ రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు పంద్రంగి సత్యనారాయణమూర్తి, భాస్కరన్ బ్రహ్మచారి, తిరివీధి లక్ష్మీరామారావు, మదర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్‌ల వ్యవస్థాపక ఛైర్మన్, యువ న్యాయవాది తిరివీధి కృష్ణ వినతి మేరకు నేత్ర, దంత, సాధారణ వైద్య సేవలు అందించినట్లు చెప్పారు. రామకృష్ణ సేవా సమితిలో నిత్యం అన్నదానం గ్రహించే పెద్దలైన వారు ఆసుపత్రికి రాలేని పరిస్థితిని గుర్తించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించినట్లు చెప్పారు. అవసరమైనవారికి శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా చేయనున్నట్లు వివరించారు. మెడికల్ క్యాంపులో 200 మంది వివిధ రకాలైన వైద్య సేవలు పొందారు. తిరివీధి లక్ష్మీ రామారావు, మదర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్, యువ న్యాయవాది తిరివీధి కృష్ణ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.తనూజ, ఐ స్పెషలిస్ట్ హరికృష్ణ, జనరల్ డాక్టర్ దినేష్, డెంటిస్ట్, హాస్పిటల్ సిబ్బంది, రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు పంద్రంగి సత్యనారాయణమూర్తి, భాస్కరన్ బ్రహ్మచారి, యువ న్యాయవాది తిరివీధి కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించాలి

ప్రజాశక్తి - కుక్కునూరు

మారుమూల గ్రామాల్లో అందుబాటులో ఉంటూ రోగులకు అత్యవసరమైన వైద్య సేవలందిస్తూ ప్రాణాలు కాపాడానికి గ్రామీణ వైద్యులు చేసే ప్రథమ చికిత్స ఎంతో ముఖ్యమని కుక్కునూరు మండల గ్రామీణ వైద్యుల వెల్ఫేర్ అషోషియేషన్ అధ్యక్షుడు కొంగా దైవప్రసాద్ అన్నారు. కార్యదర్శి ఎస్‌కె చాంద్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం గ్రామీణ వైద్యుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దైవప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో రోగులకు సమయానికి చికిత్స చేసి ఎందరో ప్రాణాలు కాపాడుతున్న గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రభుత్వం తరపున గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి వారి సేవలను మెరుగుపరచాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గ్రామీణ వైద్యులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ సదస్సుకు 30 మంది గ్రామీణ వైద్యులు హాజరయ్యారు. ఉపాధ్యక్షులు ఎ.వెంకటరమణ, ట్రెజరరీ సభ్యులు మునుగడ నాని, ముఖ్య అతిథులుగా జనసేన కుక్కునూరు మండలాధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్ పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు, జ్ఞానరెడ్డిలకు అభినందన

ప్రజాశక్తి - చింతలపూడి

జిల్లా మున్సిపల్ విభాగానికి అధ్యక్షులుగా నియమితులైన బొడ్డు వెంకటేశ్వరరావుకు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులుగా నియమితులైన జ్ఞానరెడ్డికి వైసిపి చింతలపూడి నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

దస్తావేజు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం గ్రామం, డోర్‌నెం.3-31/2కు చెందిన చల్లపల్లి నాగపట్టియ్య, S/o.చల్లపల్లి రత్నాచారి అను నాయొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ది.19-03-2014 సం॥రం తేది నాటి ద.నెం.784/2014 మరియు ది.13-06-2012 సం॥ తేదీ నాటి ద.నెం.2285/2012 గల రెండు లింకు దస్తావేజులును ది.11-12-2024 తేదీన ఒక కవరులో పెట్టుకుని నా ఇంటి వద్ద నుండి విస్సాకోడేరు వెళ్తుండగా మార్గమధ్యలో జారి పడిపోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చల్లపల్లి నాగపట్టియ్య, S/o.చల్లపల్లి రత్నాచారి, డోరునెం.3-31/2, పెన్నాడ అగ్రహారం, పాలకోడేరు మండలం, ప.గో.జిల్లా.

PUBLIC NOTICE

This Public Notice is given on the instructions of my client Sidda Jayaraju, S/o.Satyanarayana, R/o.D.No.4-24, Near Subbarayadu Temple, Undrajavaram (V) & (M), E.G.Dist., AP. as follows

My Client Lost the Regd. Documets i.e., Regd. will dated 24-09-199 Doc.No.186/BK3 of Tanuku S.R.O. and Regd. Sale deed Doc.No.1709/1995 dated 04-07-1995 of Tanuku S.R.O. While he was travelling to Tanuku. Therefore this public Notice is issued to all that any body was in the Possession of the said Original document they shall come forward with documentary proof with in 7 days from date of this notice to under signed, else of shall be deemed that there are no claims (or) objections over the Scheduled property and the transactions will be proceed with

Pamm V.Naga Veera Bharan
Advocate, Tadepalligudem
Cell:7702311197

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 305/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పజ్జూరి రమేష్ అండ్ అనదర్ **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 5-23, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: పజ్జూరి మోహనరాణి, W/o. రమేష్, డోర్ నెం. 5-23, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 121/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
వెలగన నాగమణి అండ్ అనదర్ **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: వెలగన నాగమణి, W/o. సత్యనారాయణ, డోర్ నెం. 4-402, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, డోర్ నెం. 4-65, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 315/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పజ్జూరి వీరమణి అండ్ అనదర్ **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 4-75, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, డోర్ నెం. 4-65, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 237/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
బొర్రా గీతారాణి అండ్ అనదర్ **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: బొర్రా గీతారాణి, W/o. ప్రకాశరావు, డోర్ నెం. 18-4-1, 19వ బ్లాకు, పాలకొల్లు మునిసిపాలిటీ, బంగారువారి చెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 347/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
కట్టా రాజరాజేశ్వరి అండ్ అనదర్ **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: కట్టా రాజరాజేశ్వరి, W/o. మురళి, డోర్ నెం. 5-104, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, డోర్ నెం. 4-65, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 325/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పితాని లక్ష్మి అండ్ అనదర్ **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: పితాని లక్ష్మి, W/o. గాంధీ, డోర్ నెం. 3-75, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 96/2020

బిట్వీన్:
కొండేటి జాకబ్ **-వాది**
అండ్
యింటి గంగాభవాని **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

యింటి గంగాభవాని, W/o. (లేటు) వెంకటేశ్వరరావు, H/o పాపిడి నాగరాజు, గుత్తులవారిపేట, 28వ వార్డు, పాతకాలువగట్టు రోడ్డు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది కొండేటి జాకబ్ గారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 303/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
పజ్జూరి రాంబాబు అండ్ అనదర్ **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: పజ్జూరి రాంబాబు, S/o. కోటేశ్వరరావు, డోర్ నెం. 2-95, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 2-95, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 27/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
ఆరేపల్లి లక్ష్మి మంగతాయారు అండ్ అనదర్ **ప్రతివాది -ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: ఆరేపల్లి లక్ష్మి మంగతాయారు, W/o. చినవెంకటరత్నం, డోర్ నెం. 3-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం H/o కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: బోళ్ళ సుబ్రహ్మణ్యం, S/o. మాధవరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 26-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 22-12-2024 సెల్: 98662 59514

దస్తావేజు పోయినది

నా క్లయింటు శ్రీ సిద్దా సత్యనారాయణ గారి కుమారుడు సిద్దా జయరాజు తరుపున ఇచ్చు ప్రకటన వివరములు : మా క్లయింటు గతంలో తన యొక్క డాక్యుమెంట్‌లు అనగా రిజిష్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నెంబరు 186/B.K3 ది.24-09-1990 మరియు రిజిష్టర్డ్ స్థిర ఆస్తి క్రయ పత్రం డాక్యుమెంట్ నెంబరు 1709/1975 ది.04-07-1995లను తన స్వగృహము ఉండ్రాజవరం నుంచి తణుకు తీసుకొని వెళు తుండగా పోగొట్టుకొనియున్నారు. కావున ఆ డాక్యుమెంట్స్ ఎవరికి అయిన దొరికిన యెడల మా క్లయింటుకు అందచేయగలరు.

పమ్మి.వి.నాగవీరభద్రుడు
అడ్వకేట్
తాడేపల్లిగూడెం
సెల్: 7702311197

క్లయింట్ అడ్రస్సు
సిద్దా జయరాజు
S/o.సత్యనారాయణ
డోరునెం.4-24,
ఉండ్రాజవరం గ్రామం,
ఉండ్రాజవరం మం., తూ.గో.జిల్లా.

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు

ఎఫ్.డి.ఐ.ఎ.నెం.1/2004
ఓ.యస్.నెం.51/2015

Between:
మండ వివేకానంద ...పిటీషనరు/వాది
మరియు
ఎరుబండి వెంకట సుబ్బలక్ష్మి వగైరా ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు
రెస్పాండెంట్లు 3 టు 9 :
3.చల్లా సుజాత, భర్త కృపావంత్, డోరునెం.4-202, చాగంటి వారి మెరక, లక్ష్మణేశ్వరం, నర్సాపురం.
4.కందుల అనిత, భర్త సుభాష్, 21వ వార్డు, పీచుపాలెం, నర్సాపురం.
5.వలవల ఉషాశ్రీ, తండ్రి ప్రభాకరరావు, 21వ వార్డు, పీచుపాలెం, నర్సాపురం.
6.వలవల కుమారి, తండ్రి ప్రభాకరరావు, 21వ వార్డు, పీచుపాలెం, నర్సాపురం.
7.వలవల హనీష్, తండ్రి ప్రభాకరరావు, 21వ వార్డు, పీచుపాలెం, నర్సాపురం.
8.పచ్చా రామకృష్ణ, తండ్రి సుబ్రహ్మణ్యం, డో.నెం.8-2-6/9-1, ప్రశాంతి స్ట్రీట్, నర్సయ్య అగ్రహారం, భీమవరం.
9.మండ సునీల్ మూర్తి, తండ్రి పచ్చా రామకృష్ణ, డో.నెం.8-2-6/9-1, ప్రశాంతి స్ట్రీట్, నర్సయ్య అగ్రహారం, భీమవరం.

పై నెంబరు పిటిషనర్ మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి ఫైలులో O.S.No.51/2015 ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం ఫైనల్ డిక్రీ ఇప్పించవలసినదిగా కోరుచు ఎఫ్.డి.ఐ.ఎ.నెం. 1/2024రున పైకోర్టు వారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు మీకు నోటీసులు ఎన్నిమార్లు పంపించిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నందున పై నెంబరు గ్రంథములో మీపై పేపర్ ప్రకటన ద్వారా నోటీసు అమలు చేయుటకు కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు గ్రంథములో మీరు **10-01-2025** తేది ఉదయం గం.10.30 ని॥ల నుండి స్వయముగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేసుకొనుటకు వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజున హాజరై అభ్యంతరములు తెలియజేసుకొనవలెనన్ని లేనిచో సదరు పిటీషన్ మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

సరిపల్లి రామ సత్తయ్య
నర్సాపురం అడ్వకేట్
ది.22-12-2024 సెల్: 9848837555

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా.

E.P.No.21/2022 in
O.S.No.106/2021

Between:
M/s.చరణ్ తేజ ట్రేడర్స్,
Rep. by Proprietor Ch.చరణ్ తేజ ...DHr
And
1.M/s.పవన్ సాయి ఫిష్ ఫీడ్స్,
Rep. by Proprietor. GNV.సత్యనారాయణ
2.GNV.సత్యనారాయణ ...JDRr's
Substitute Service Against JDr's 1 & 2:
1.M/s.పవన్ సాయి ఫిష్ ఫీడ్స్, Rep. by Proprietor. GNV.సత్యనారాయణ, డోరునెం.20-96, శాంతి కాంప్లెక్స్, పి.పి.రోడ్, ఆకివీడు గ్రామం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
2. GNV.సత్యనారాయణ, S/o.గంగరాజు, Proprietor పిఎస్ సాయి ఫిష్ ఫీడ్స్, డోరునెం.20-96, శాంతి కాంప్లెక్స్, పి.పి.రోడ్, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు EP లో Sale నోటీసు అమలు నిమిత్తము డిహెచ్‌ఆర్ మీకు అనగా జెడిఆర్స్'S 1 & 2 కు పై కోర్టు నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు మీకు పంపినప్పటికి మీరు వుద్దేశ్యపూర్వకముగా Sale నోటీసులను తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నందున, పై నెంబర్ EP లో మీకు నోటీసు అమలు నిమిత్తం ఈ పత్రికా ప్రకటన ద్వారా అమలు చేసే విధంగా ఆర్డరు పొందియున్నారు. అందుపై మీ తరపున వాదనను, కౌంటర్ వగైరాలు దాఖలు చేసుకొనుటకు లేదా వినిపించుకొనుటకు మీ హాజరు నిమిత్తం స్వయముగా కానీ సంపూర్ణముగా సంజయిషీ పొంది అన్ని ప్రశ్నలకు వుత్తరములు చెప్పకూడిన ప్లీడర్ గారి ద్వారా కానీ అటులనే మీ అనుమతి పొందిన ఒక వ్యక్తి ద్వారా గాని సదరు Sale నోటీసు అమలు పై ప్రత్యుత్తరములు చెప్పగలందుకు పై కేసును ది.2025 సం జనవరి నెల 03వ తేదీ ఉదయం 10.30 గంటలకు (ది.03-01-2025) ఈ కోర్టులో హాజరగుటకున్ను ఆ రోజున Sale నోటీసును మీపై ఎందుకు అమలు చేయకూడదో వుదహరిస్తూ శ్రీకోర్టు వార్కి కౌంటర్ వగైరాలు దాఖుల చేయు నిమిత్తం కేసును వాయిదా వేసినందున మీకు తెలియచేయడమైనది. పైన చెప్పబడ్డ దినమందు మీరు హాజరు కాకుండా తప్పి పోయిన యెడల మీ పరోక్షమందు వాజ్యమును విమర్శ చేసి తీర్మానించడమగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 03-01-2025

దశిక మురళీకృష్ణ, కరుటూరి రామకృష్ణ
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.
సెల్: 7386335599
ఎ.బాలరాజు, అడ్వకేట్, తణుకు.
సెల్: 9493955405